# సావిత్రి గ్రహించని సత్యం —

నాంతో ఆమె ప్రాణం తెప్పరిల్లింది గానీ, ఆ భావాన్ని దాచేసి, వచ్చినవ్యక్తి కొత్త అటాణమ్మకేసి చూసినట్లు చూసింది.

'మీరు' అందామా 'నువ్వు' అని పిలుద్దామా అని చూసి; పంచేకట్టినమలాంటి చూపు చూసి "నువ్వు మామయ్యగారి సత్యానివా" అని అడిగింది. "మరిచిపోయ్యేవన్నమాట!" అన్నాడు సత్యం నొచ్చుకుని, చిన్నబుచ్చుకుని.

సావిత్రిని సత్యం చాలా ఆప్యాయంగా చూసేడు. హోల్డాలు బండిలో పడేయబోతూ "ఎక్కగలవా జాగ్రత్త" అని అడిగి, కచితంగా అపిల్లకి ఎద్దబండీ ఎక్కడం రాదని గ్రహించి; హోల్డాలు క్రింద పడేసి 'దీనిమీద కాలేసి ఎక్కు" అని చెప్పేడు.

బి.య్యే ప్యాసయింది సావిత్రి. లెఖ్ఖలు బి.య్యేలో ఆపిల్లకి ఫస్టుక్లాసువచ్చింది. తండ్రి పరంధామయ్యకి ఇంతకంటే గర్వం కాని మరోవ్యాపకంగాని లేదు. తల్లి బంగారమ్మమాత్రం 'ఎంతట ఓ అయ్యచేత దీన్ని పెడదామా' అని ఊవ్విళ్లూరేది. అందులోకీ ఆ ఒకఆయన ఎవరో పరాయివాడుగాకుండా మేనల్లుడు సత్యమే అయితే ఎంతో బాగుంటుందని ఆవిడ అభిప్రాయం. కాని ఆమె నోరు మెదపలేదు. ఆయింట తల్లి ఒక్కర్తీ ఒక్క పక్షం—తండ్రీ కూతుళ్లిద్దరూ ఒక పక్షం. బంగారమ్మ బి. ఎ. అవకపోవడం చేత; ఆవిడా; ఆవిడతోపాటు ఆవిడ పుట్టింటి వంశంఅంతా ఎడ్డెమనుష్యులని తీర్మానిస్తూ వుంటారు పరంధామయ్యగారు అవకాశం దొరికినప్పుడల్లా.

సావిత్రికి ఏంతో చేదకాదు. కలవులు కావడం ఒకటి, రెండోది పూరికెళ్ళి కునుకు వచ్చిడం! ఎవర్నయినా ఉడికించడం— అందం చందం చాటూ దర్పం ప్రదర్శించి ఎవర్నైనా అల్లరిపెట్టడం గారాలపిల్ల సావిత్రికి యిష్టం! ఈ హాబీలు అంతగా తీరలేదు.

ఇంట్లో అమ్మమాత్రం లోకువ. తండ్రి సరేసరి. వూళ్ళో ఎవరికెవరు గనుక!

పోనీ మావయ్యగారి వూరువెడదాం అనిపించింది. అది పుత్తపల్లెటూరు. మావయ్యా, అత్తయ్యా వాళ్ళకొడుకు సత్యం ఎడ్డెమనుషులు! ఇవి సావిత్రికి తండ్రి అవకాశం కలిగినప్పుడల్లా నూరిపోసిన విషయాలు. అందేత నే సావిత్రికి ఆవూరు వెళదామనిపించింది. 'కొంకులమన్యకి వెడితేనే వాంఛకి రాణింపు' అనుకుంది.

రైలు ఆగుతూవుండగానే బోర్డుకేసి ఆత్రం చూసింది సావిత్రి. అసలు స్టేషనే నిర్మానుష్యంగావుంది. సావిత్రి దిగిందో లేదో రైలు కూసింది. ఆమెకి ఎవరిమీదో తెలీకుండా కోపంవచ్చింది. తన హోల్డాలు తానేదింపుకోవడంకన్నా తలవొంపు యింకొకటి లేదు.

వెళ్ళిపోయిన రైలుకేసి కసిగా చూస్తున్న సావిత్రి, "కొంచెం ఆలస్యం అయ్యింది సావిత్రీ, పాడురొద్దులు కొత్తజేసేయి!" ఆ మాటలు వినిపించి వెనుదిరిగింది.

ఇంతలో స్టేషనుమాష్టరు సత్యాన్ని పలకరించేడు. "మా అత్తయ్య కూతురు సావిత్రి" అని, చెప్పి, మళ్ళీ చటుక్కున జ్ఞాపకం తెచ్చుకొని "బియ్యే ప్యాసయ్యిందండీ మాష్టారూ...అందుకే రెండెడ్ల బండీ ఎక్కడం రాదు!' అని నవ్వేడు సత్యం.

బదులుగా స్టేషనుమాష్టరూ కూడా వయసు మళ్ళిన నవ్వు ఒకటి నవ్వి తిరపనిలోనిమగ్నుడయిపోయ్యేడు. సత్యం చిలిపితనం చమత్కారం సావిత్రి మెచ్చుకోలేదు. బి. ఏ. ఫేలయి వుడుక్కున్నాడనుకుంది.

"బండివాడివి నువ్వేనా, యింకా ఎంతదూరం వెళ్ళాలికి?" - చాలా సిన్సియర్ గాఅడుగుదామనుకున్నా సావిత్రి, గొంతులో ఎక్కసక్కెం ధ్వనించింది. "చిత్తం" అంటూ సత్యం ఛంగున బండిమీది కెగిరి ఎద్దుల్ని అదిలిస్తూ "ఎనిమిది మైళ్ళు వెళ్లాలి" అన్నాడు.

చనువుగా మధ్య మధ్య కుశల ప్రశ్నలు వేస్తూ హుషారుగా వున్నాడు సత్యం. బండిలో గడ్డిమీద, మళ్ళమీద కూర్చునట్లు కూచున్నది సావిత్రి. "పేరకపోయి వచ్చేనురా!" అన్నట్లు ముహం పెట్టుగుంది.

మువ్వలు గలగలమన ఎద్దులు పరిగెడుతూ వుంటే-సత్యం ముంగురులు మొహాన పడి నృత్యం చేస్తూ వుంటే-నీరెండలో చుట్టూతా పచ్చని చెట్టూ చేలూ ఎంతో అందంగా వెలిగిపోతూ ఉంటే...అంత ఆహ్లాదకరమైన ప్రయాణం కూడా సావిత్రి దర్పాన్ని చెరపలేకపోయింది!...ఆ ప్రశాంతతా, పచ్చతోరణమూ, ఆమె వూహించుకున్నది గాకపోవడంచేత బలవంతంగా ఆనందం అణగతొక్కేసింది.

మిసమిసలాడే యౌవనంలో వున్న సత్యం నిండు విగ్రహమూ, చెంపకు చారడేసి ఉన్న కళ్లల్లో నైర్మల్యమూ, మాటలలోని నిరాడంబరమూ కూడా ఆమె అహంకారాన్ని తగ్గించ లేకపోయేయి. "పల్లెటూరి మొద్దు" అన్నమాటే బలవంతంగా మననం చేసుకుంటున్నట్లు ఆ పిల్ల అతనికేసి చూసింది.

"ఈ కోడుమీద యిా వీ...లో ...



తోలుకుపోటం అంటే నా కెంతో సరదా తెలుసా!" — సత్యం చెప్పేడు కాని, సావిత్రి వినలేదు. ఆమె ముభావం గ్రహించి "ఏం! సావిత్రీ! ఒంట్లో బాగా లేదా. ఇదో యిల్లు వచ్చేసిందిలే!" అని ఎద్దుల్ని అదలించాడు.

అలాగ అతడు అన్న అరగంటకి గాని ఇల్లు రాలేదు. మావయ్య యింట్లో లేడు. అత్తయ్య సుందరమ్మ ఎదురువచ్చి "ఎన్నాళ్ళకెన్నాళ్ళ కమ్మా! రా! రా! ఎళ్ళ తరబడీ మేం అడగడమే గానీ నువ్వు రానూ లేదు. మీవాళ్లు పంపనూ లేదు." అని సాదరంగా యింట్లోకి తీసుకుని వెళ్ళింది.

పెద్ద దేవిడీ గడప, దాటు తున్నప్పుడు సావిత్రి బొటనవేలికి తగిలింది. అంతలేనీ ద్వారబంధా లెందుకో అనుకుంది. ఇంటి ముంగిట ముగ్గులూ "ద్వార బంధం" గుమ్మలకి రంగులూ మరీ కొట్ట వచ్చినట్లున్నాయి. ఇంట్లో ఏ ద్వార బంధమూ తలకి తగలదు. అన్నింటికీ పెద్దపెద్దగా జా ఫ్రా పల్లెర్లు కట్టేరు.

సావిత్రి సుందరమ్మ వేసిన అన్ని కుశల ప్రశ్నలకీ తనకు తోచిన విధంగా జవా



పరీక్ష పేపరు కాదుకదా అను
కుంది. ఆ కక్కుర్తికి మార్కులు
రిమార్కులు యివ్వగల" మొన
గాళ్లు" లేని ఆమె ధైర్యం!

పెద్ద పెరట్లో సాయంత్రం సుందరమ్మ తులసిపూజ చేస్తున్నప్పుడు సావిత్రికి సత్యం చెల్లెలు ఒక పనిమీదొచ్చింది. వసంత ఒక ముక్కాలిపీట తెచ్చి వేసి "కూచో వొదినా" అంది. సావిత్రి కూచుంది.

"ఆకాశంనిండా పేదరాశి పెద్దమ్మ కుంకమూ పసుపూ ఎంతేసు కుంది వొదినా! చూడు"— వసంత ఏదో కొత్తవింత చెపుతున్నట్టు వేలెత్తిచూపించింది సావిత్రికి.

"ఎవరు చెప్పేరు నీకు. నే చెబుతా విను. వెలుగే అలాగ "స్కేటర్" అయ్యింది"— సావిత్రి గర్వంగా చెప్పి విపులంగా చెప్పేననుకుంది. "నువ్వేం మాటాడుతున్నావో ఆ భాష నాకు తెలీద"న్నట్టు కళ్లింత చేసుకుని వసంత కిమ్మనకుండా అక్కడి

పెరడంతా పాదులూ మొక్కలూ ఎక్కువగా వున్నాయి. చిక్కటిచిక్కగా పనిపిల్లాడి వూహాలలాగ ఒకదానిమీద ఒకటి, అల్లుకుని పోయేయి. గడిసెకం మొలిచింది. రకరకాల పూలూ తీగలూ ఉన్నాయి. వాటిలో చాలాభాగం సావిత్రి ఎరుగనివి.

ఒక్కపక్క ఆవుల పాకలో రెండు [illegible] రెండు ఆవులూ వున్నాయి.

అక్కడ ఏ మొక్కా పూతూ లేవు ఆవులలో కపిల గోవు సావిత్రికి నచ్చింది రెండు కొబ్బరిచెట్లు, ఒక కరివేపాకు చెట్టు వరుసగా వున్నాయి. పెద్ద బాదం చెట్టు కూడా వుంది. కొబ్బరి చెట్టుమీదినించి గబగబ ఒక ఉడుత దిగివచ్చి తులసి కోటదగ్గరినక్కళ్ళ మీద నుంచుంది. అది [illegible] ముందు రెండు చేతులతోనూ ఏదో తింటవుంటే వెక్కిరించినట్టుంది సావిత్రికి. [illegible]

# ★ సావిత్రి గ్రహించిన సత్యం ★

కుంది ముచ్చటపడి తనలో తనే.

పాలుతియ్యడానికి దూడని వదుల్తూ సత్యం పాలచెంబుతో అక్కడికివచ్చి "ఏం వసంతాలూ! మీ వొదిన నవ్వుతున్నదే. మన అదృష్టం పండిందన్నమాటే!" అని గబ గబా పాలలోకి వెళ్ళిపోయేడు.

సావిత్రికి చప్పున ఏ జవాబూ స్ఫురించలేదు. సత్యాన్ని మాటల్లో చిత్తు చెయ్యడానికి ఉదయం వచ్చిన దగ్గర్నుంచి తన విజ్ఞానం అంతా తిరగేసి సావిత్రి చేసిన ప్రయత్నం ఫలించింది కాదు. ఆమె ఏమీ అనకండా పౌరుషంగా వచ్చి, సత్యం పాలు పితుకుతూ వుంటే తదేకంగా అటు చూస్తూ నించుంది.

సత్యం వేగంగా పాలు రెండుచేతులతో పిండుతూనే సావిత్రికేసి తిరిగి "మావూరు బావుంది కదూ!" అన్నాడు.

"ఏడ్చినట్లుంది" అని కసిగా జవాబిచ్చింది సావిత్రి. "అమ్మయ్య యిప్పటికి దెబ్బతీసేను" అని నిట్టూర్చింది.

సత్యం కొంచెం నొచ్చుకున్న వాడల్లా తమాయించుకొని "సరే లే! మొదట్లో అలాగే అన్నా...తర్వాత వదిలి వెళ్ళలేనంటావ్ తెలుసా?" అని పాలుతీయడం ముగించి, "వసంతా! ఇది అమ్మకివ్వమ్మా!" అని చెంబు అక్కడ వుంచి నూతి దగ్గరకి వెళ్ళిపోయాడు.

చీకట్లు ముసిరి ఆకాశంమీద బిలాబిలా నక్షత్రాలు నిలిచేవరకూ పక్షులు ఒకటే గోల పెట్టేసేయి. సావిత్రి ఇర్కిరం కొంపిట్లు యింత అల్లరి చెయ్యడం ఎన్నడూ చూడలేదు. వాళ్ళ పెరట్లో దేశవాళీ విదేశీ మొక్కలు రకరకాల పూలవిన్నీ ల్లలు వున్నాయి గాని యీ అల్లిబిల్లి మొక్కలే ఆమెను ముగ్ధురాల్ని చేసేయి.

అది వరకే తనకి వున్న ఎన్నో దురభిప్రాయాల్ని మార్చుకుందికి సావిత్రి అభిమానం వొప్పుకోలేదు కానీ, లేకపోతే యీ పాటికే ఆ పిల్ల వెర్రి ఆనందంతో తువ్వాయితో ఆడీ, వసంతతో పాడి, పూలుకోసుకొని గంతులు వేసిదే!...

దీపాలు పెట్టిన కొంచెం సేపటికి రామచంద్రంగారు యింటికి వచ్చేరు.

కాళ్లు కడుక్కుంటూనే "అమ్మాయ్! సావిత్రీ అని కేకేసి సావిత్రి ప్రాణం విసిగే వరకూ కుశల ప్రశ్నలు వేసేరు. ఆఖరికి "మీ ఇంట్లో నేను పోయిన సారి వచ్చేసరికి మల్లి అంటు ఒకటి వేసేరు కదా! అది పూసిందా?" అని కూడా అడిగేరు. "మీ వంట పుట్టి ఇదివరకావిడేనా? ఆవిడ కొంచెం చెయ్యి విసురు బాపతుటగదా; మీ నాన్న తీసేస్తానన్నాడులే" అని భోగట్టా చేసేరు. "ఓ ఆవిడా! నేను యింటర్మీడియెట్ ఫస్టియర్ కదూ అప్పుడూ" అన్నది సావిత్రి.

సావిత్రికి మేనమామంటే సహజంగా కొంత భయమూ, గౌరవమూ వున్నాయి. అది తప్పించుకోలేనిది. అతగాడింక కుశల ప్రశ్నలు మానేసి "భోజనాలు చెయ్యండమ్మాయ్!" అని వీధి సావిట్లోకి వెళ్ళిపోయేనాకా అక్కడే నిలబడింది ఓపికగా.

వసంత పచ్చగా బంగారం ఛాయలో ముద్దు వస్తూవుంటుంది. ఉడతపిల్లలాగ చురుగ్గా వుంటుంది. కాని కొంచెం గడుసరి. పల్లెటూరిదెమో మరి. ఈ పిల్ల ప్రశ్నలకే సావిత్రి తికమక అయ్యేది.

భోజనాలదగ్గర సావిత్రి తిండివాలకం చూసి 'అయ్యో! తల్లీ సురీ తూచి తూచి తింటూన్నావేమిటి? అందుకే తోటకూర కాడలాగ యిలా అయిపోతున్నావ్!" అని ఆప్యాయంగా దెబ్బలాడింది సుందరమ్మ.

"నాకింతే అలవాటత్తాయ్. అదీగాక అన్నం పుత్త "స్టార్చ్". అది తింటే బలం ఏమీరాదు! అనన్నీ మీ చాదస్తాలు!" సావిత్రి పెరుగులో చెయ్యిపెట్టి అన్నం కెలుకుతూ డిఫెండ్ చేసుకోజూసింది.

"అది కాదమ్మా! లావెక్కిపోతామేమోనని బెంగ!...సావిత్రి నసే దేముందిలే, యీ కాలం కాలేజీ అమ్మాయిలందరికీ యిదే భయం!" కొంటెతనంగా అంటున్నాడు సంభావణ సత్యం.

టిక్కెట్టు లేకుండా రైలు ఎక్కినవాడిని చూసినట్టు చూసి "నువ్వు కాలేజీ • న్నీ తిరిగి స్టడీ చేసేవు కాబోలు!" అని దెప్పిపొడిచింది సావిత్రి.

సత్యం ఆమె వెటకారం పట్టించుకోకండా ముంతలో పెరుగు కుమ్మరించుకుని, రెండు అంటిపళ్లు అందులో వేసుకుని జుర్రడం మొదలెట్టాను. సావిత్రి ఆశ్చర్యంగా అటు చూడడం గమనించి వసంత "వదినా! నేర్చుకుంటున్నావా?" అని నవ్వేసింది. "ఇదం బ్రహ్మవిద్యా...అల్లీబ్రా... నేర్చుకుందికి. బండ కూటి తిళ్లు నాకు అసహ్యం!" అని సావిత్రి చెయ్యి కడిగేసుకుంది. సుందరమ్మ నొచ్చుకుందిగాని నోరు మెదపలేదు. భర్తదగ్గర ఆవిడకి చాలా భయం.

సత్యం, వసంతా యిద్దరూ నేరస్థుల్లాగ మూతులు కడుక్కుని అవతలికి పోయేరు.

సావిత్రికి ఇంటిదగ్గర అలారం పెట్టుకున్నా తెలివి వచ్చేది కాదు. కాని అక్కడ కోడి కూతలు "లేస్తే కాని వదలవురా" అని పించి—సూర్యోదయం అయ్యేసరికే లేచిపోయింది. వసంతకూడా గబుక్కున లేచి వచ్చి "వదినా వొదినా! నీ ముహం జూసేనమ్మా! ఏం జరిగినా నీదేనమ్మ అది" అని సావిత్రిని పెరట్లోకి రెక్కపుచ్చుకుని తీసికెళింది.

సత్యం చెట్టెక్కి వేప్పుల్ల విరుచుకుని పళ్లుతోముకుంటున్నాడు. సావిత్రిగర్వంగా టూత్ పేస్టూ, బ్రష్షూ పెట్టి పళ్లు తోముకుంది. వసంతకూడా పేస్టు పుచ్చుకుని "తియ్యగావుందె తల్లీ!" అనుకుంటూ కొంత తినేసింది.

సావిత్రి ఒక్కర్తికీ కాఫీ కలిపి ఇచ్చింది





ఆంధ్రప్రదేశ ఏజంట్లు
మెసర్సు సీతారామాంజనేయ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ. సికింద్రాబాదు.

RATNAMS 'N'-OIL.


అంగవరములు బలహీనత చెంది, చిన్నదినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904)
మలకపేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.

* కుమారి మాత్రలు *



బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా : రు. 3 స్పెషల్ : రు. 5 అదన స్పెషల్ : 8/- ఇంగ్లీసు నే వ్రాయండి.
P. DEEVEE & CO (M-1) CALCUTTA-40




చిత్రం: ఎస్. వెంకటేశ్వర శాస్త్రి, కాకినాడ.

సుందరమ్మ. వసంతా, సత్యం యిద్దరూ "దద్దిణం" తిన్నారు. అంతలో రామచంద్రం గారు యింట్లోకి వచ్చి "అమ్మాయి సావిత్రీ! ఇదో యిడ్డెన్లు. అయ్యగారు వేడి వేడివాయి తీసి ఇచ్చేరు. మీకు మీ యింట్లో టిఫిన్లాయిరి–నాకో యిక్కడ దేవతార్చనాయిరి–" అని అరడజను యిడ్డెన్ల పొట్లం ఆమె చేతులో పెట్టి, స్నానానికి వెళిపోయేరు.

'ఐతే యీ గ్రామంలో అయ్యగారి హోటేలూ గాంధీపార్కూ కూడా వున్నాయన్నమాట!" అని వెటకారం చేసింది సావిత్రి సత్యాన్ని. సత్యం నవ్వుతూ "మీ వొదిన ఏమిటో అంటున్నది విను వసంతాలూ!" అన్నాడు చెల్లాయినుద్దేశించి.

"అంతేకాదు వొదినా మా వూళ్ళో సంత కూడా అవుతుంది ఎల్లుండి!" అమాయకంగా వసంత చెప్పింది.

"ఓహో! అలాగా!" అని కళ్ళు చక్రాల్లాగ తిప్పింది సావిత్రి. "మీ అన్నయ్య అక్కడ ఏమిటి అమ్మతా జేమిటి?" అని. యిడ్డెన్లు రెండు తిని, తక్కినవి అవతలికి నెడుతూ అడిగింది.

"ఛీ! మేం కొనుక్కొంటాం" అని విసుక్కుంది వసంత.

సత్యం కేసి 'చూసుకో నాదర్జా' అన్నట్లు చూసి ప్లేటులో చేయి కడుక్కుంది సావిత్రి.

సత్యం పనివున్నవాడిలాగ వెళిపోయేరు. రామచంద్రంగారు దేవతార్చనకి వెళిపోయేరు వసంత బొమ్మలన్నీ పట్టుకుని పొరుగింటికి కాబోలు "తుర్రు"మన్నది.

సావిత్రికి ఆ యింటి వ్యవహారమంతా ఆశ్చర్యంగా అనిపించింది. కుతూహలం కలిగింది. ఈ సత్యం తను అనుకున్నంత 'సంబన్న' కాడు. అత్తయ్య ఆచారం శుచీ శుభ్రం, కలుపుకోగుతనం అవీ సావిత్రికి విస్వరపాటు కలిగించాయి. వసంత మొదలు మామయ్యదాకా ఆమె నింత పిసరయినా కొత్తగానూ, ఎరుసుగానూ చూసేరు

సత్యం అందగాడని ఒప్పుకుంది సావిత్రి హృదయం. కాని తండ్రి చెప్పిన "ఎడ్డెరిక్కం" యింకా అతనిలో వెతుకుతూనే వుంది ఆ పిల్ల మనసు. తను ఫస్టుక్లాసులో ప్యాసవుతే సత్యం ఫేలయ్యేడు. అందులోకి తను చదివింది మద్రాసులో. సత్యం చిన్న వూళ్ళో. తనో లెక్కలు. సత్యం లిటరేచరు. సత్యానికి లెక్కలురావని సావిత్రి నమ్మకం కాతే తనకి యింగ్లీషు లిటరేచరు తెగ వచ్చును అని కూడా ఆ పిల్ల ధైర్యం!

సావిత్రి కల్పించుకున్న అసహ్యాం... ప్రత్యక్షంగా కనిపిస్తున్న స్వర్గం... రెండింటి మధ్యా కెరటంమీద కెరటం లాగ ఆలోచనలు తెరుగుతూ వుంటే హతాశయై వీధి గుమ్మంలోకి వెళ్ళి నిల్చుంది.

వీధి కొసదనుక అటూ యిటూ మెరపారించి చూసింది. మట్టిరోడ్డయినా చాలా మేరకు అలికి ముగ్గులున్నాయి. మధ్య మధ్య పాకలున్నా చాలావరకూ పెంకుటిళ్లే పట్నంలోలాగ ముమ్మరంగా పంగులూ "ఖ్యా" లో వచ్చి, చెవులు చిల్లులు పడేలాగ అరిచే మనిషివాళ్లూ లేరు!...

ఒకరూ అర మనుషులుమాత్రం అక్కడ సందడి. కొందరు కన్నెపడుచులు పాదాలకు పసుపు రాసుకుని తడిజుట్టు ముడివేసుకుని చెరువునించి కాబోలు నీళ్లు తెచ్చుకుంటున్నారు.

అ సెరమ్మంత బిందెలను మోసుకొస్తున్నా ఎక్కడా అలసటగానీ, గాభరాగాని లేకండా ఒయ్యారంగా నీళ్లు తెచ్చుకుంటున్న ఒకరిద్దరు తనతోటి పిల్లల్ని చూసి, సావిత్రి యీసుపడింది. వాళ్ళేం తింటారు చెపుమా? నాజూగ్గా కలువ కాడల్లాగ వున్నారు అనుకుంది.

ఇంతలో తన యీడుదే ఓ పద్దెనిమిదేళ్ళ కన్నెపిల్ల సావిత్రిని పరీక్షగా చూస్తూ పుస్తకాలు పట్టుకుని ఆ యింట్లోకి వచ్చింది. ముందుగదిలోకి తొంగిచూసి ఎవరూ లేకపోవడం గమనించి వెనుదిరిగి సావిత్రినే అడిగింది. "ఏవండీ! సత్యంగారు లేరా?" అని నాగుపాములాగ అంతిబారువున్న ఆ పిల్ల జెడకేసి చూస్తూవున్న సావిత్రి తెలివి తెచ్చుకుని 'లేరు"—అంది, "ఎంగావాలి" అని అప్రయత్నంగా అడిగింది.

పట్నంలో బ్రతుకుతూ కాలేజీలో అంత చదువుకొన్న సావిత్రి సంస్కారమూ, నాగరికతా అన్నీ కలిపి అనుకున్న కమిటీ అంటే ఆపిల నిగురించి సత్యంగురించీ అదోలాగ అనుకోవడం

"పాఠం చెప్పుకుందికి వచ్చేనండీ"... "పిని గారు లేరల్లేవుంది" అని ఆపిల్ల గదిలోకి వెళ్ళబోయి ఆగి, "మీరెవరండీ" అని అడిగింది.

సావిత్రికి జవాబు వెంటనే స్ఫురించలేదు. "మిస్ సావిత్రి బి. ఎ" అనబోయి "నేను... నేను...ఇది మా మావయ్య ఇల్లు" అంది తడబడుతూ.

ఆపిల్ల అంతలో గమ్ముగా నవ్వేసి "అదా అలా చెప్పు మీరు సావిత్రివొదినన్నమాట" అని అడిగింది తనకేదో పెద్దరహస్యం తెలిసినట్లు.

ఈపరిచయం గమ్మత్తుగావుంది సావిత్రికి. 'నమస్కారం' అనడం—పొడి పొడిగా ఏవేవో మాటలనడం—మనిషి దుస్తులూ అవీ విల్వకడుతున్నట్లు చూసి "ఈ బ్లౌజు ఎక్కడ తీసేరు", "మీ కెపొడరు వాడుతారు" లాంటి ప్రశ్నలు అడగడం—ఏమీ లేదు ఇక్కడ.

ఈ ఇద్దరమ్మాయిలూ ఇంకా ఒకరినొకరు అర్థంచేసుకున్నారో లేదో వసంత రివ్వున వచ్చి బొమ్మల బుట్ట అవతలపడేసి 'అన్నయ్య పళ్ళగంప పట్టించుకొస్తున్నాడో!' అని 'అనౌన్సు' చేసింది రొప్పుతూ.

సత్యాన్ని, పళ్ళగంపని ఎదురొక్కని "అన్నోయ్! ఇన్ని వొదినకే" అన్నది కొత్తపిల్ల నిర్మలంగా మొహం అంతజేసుకొని చూస్తూ. సత్యం నవ్వుతూ "వసున్నా నమ్మా...కమలం! ఆగదిలో కూచో" అని లోపలికి వెళ్ళిపోయేరు.

సావిత్రి సత్యం పట్టుగొచ్చిన పళ్ళగంప కేసి చూసింది "అబ్బ! ఎవరు తినను బాబూ ఇన్ని పళ్ళు!" అనుకుంది. "అందులో కీ 'సీత'పలపు పళ్ళు' కూడాను...వెక్కిరించి




## ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని క్రొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

### గోకుల్ శాంటోల్ టాయ్‌లెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కల పొడరుతో (మైక్రోనైజ్డ) చాల ఇంపైన టాల్కం చేర్చబడి. తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతికి మెరుగు చూపుట. చెమటను ఆపుట. చాలకాలం పరిమళవాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను ఆపుచేయును.

### గోకుల్ శాండల్‌వుడ్ టాయ్‌లెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు. ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది.

### గోకుల్ బ్యూటీ పౌడరు:

పరిశుద్ధమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ ఛాయలలో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందించునట్టియు. క్రిమి సంహారక సంబంధమగు పట్టియు గుణములు గలది. దీని సువాసన గంటలతరబడి నిలచియుండును.

**టి.యస్.ఆర్ & కో., కుంబకోణమ్**

C. L. Mani